రేపు జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష

సోన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం (టీఎస్ఎస్‌టీఎఫ్) ఆధ్వర్యంలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు సాంఘిక శాస్త్రంలో జిల్లాస్థాయి ప్రతిభా పాటవా పరీక్ష (టాలెంట్ టెస్ట్)ను నిర్మల్ పట్టణంలోని దివ్యగార్డెన్‌లో ఈ నెల 4వ తేదీన ఉదయం 10:30 నుంచి 12:30 నిమిషాల వరకు జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీ, మోడల్‌స్కూల్‌లకు నిర్వహిస్తున్నట్లు సాంఘిక శాస్త్రం ఫోరం జిల్లా అధ్యక్షులు రాపర్తి అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జి.భూష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

వేగంగా.. ఇందిరమ్మ ఇళ్ల సర్వే!


గ్రామీణ ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపడుతున్న దృశ్యం

- జిల్లాలో 82 శాతం పూర్తి
- ఇప్పటికే 1,58,449 మంది దరఖాస్తుల పరిశీలన
- అలాగే డబుల్ బెడ్‌రూం ఇళ్లపై కూడా ఆరా
- జిల్లాకు ప్రత్యేకంగా ప్రాజెక్టు డైరెక్టర్ నియామకం
- ఇద్దరు డీఈలు, ముగ్గురు ఏఈల నియామకం పూర్తి

నిర్మల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే జిల్లాలో 82.43 శాతం సర్వే పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. మొత్తం ఇప్పటి వరకు జిల్లాలో 1.58.449 మంది దరఖాస్తుదారుల వివరాలను సర్వే సిబ్బంది పూర్తి చేశారు. దరఖాస్తుదారుల ఖాళీ స్థలాల వద్దకు వెళ్లి వీరు పూర్తి వివరాలను సేకరించడమే కాకుండా లబ్ధిదారుల ఫొటోలను సైతం తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యత నిస్తున్న సంగతి తెలిసిందే. గ్రామీణ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీల స్థాయిలో అక్కడి సిబ్బంది ఈ సర్వేను కొనసాగిస్తున్నారు. అయితే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు జిల్లాకు ఓ ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించి ఆయన ఆధ్వర్యంలో పర్యవేక్షణ కొనసాగించనుంది. స్థానిక సంస్థల ఆడిషనల్ కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతలకు అధికారిగా వ్యవహరించనున్నారు. కాగా ప్రభుత్వం ప్రాజెక్ట్ డైరెక్టర్‌తో పాటు ఇద్దరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లను అలాగే ముగ్గురు అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌లను ఇప్పటికే నియమించింది. వీరి ఆధ్వర్యంలోనే ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. కాగా గతంలో ఇందిరమ్మ పథకం కింద పని చేసి తొలగింపునకు గురైన వర్క్ ఇన్‌స్పెక్టర్‌లను సైతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకంలో భాగస్వాములు అయ్యేట్లు చూడనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వీరి జాబితాలను రూపొందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు అందినట్లు సమాచారం. అయితే ఈ విషయమై స్పష్టమైన ఆదేశాలు జారీ కానప్పటికీ ఆ దిశగా మాత్రం చర్యలు మొదలయ్యాయని అంటున్నారు. క్షేత్రస్థాయిలో ప్రాజెక్టు డైరెక్టర్‌తో పాటు ఇద్దరు డీఈలు, ముగ్గురు ఏఈలు సర్వే పనుల్లో నిమగ్నమవుతున్నారు. ఈ నెల చివరిలోగా ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ మొదలయ్యే అవకాశాలున్నందున సంబంధిత జిల్లా యంత్రాంగం ఆ దిశగా తమ బాధ్యతలను వేగంగా కొనసాగిస్తోంది.

జిల్లాలో 82 శాతం సర్వే పూర్తి

జిల్లాలో 82 శాతం ఇందిరమ్మ ఇళ్ల సర్వే పనులు పూర్తయినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. మొత్తం 1,92,233 మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. అధికారులు ప్రాథమికంగా వీరి దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. దీని ప్రకారం ఇప్పటికే 1,58,449 మంది దరఖాస్తులను పరిశీలించి సర్వే పూర్తి చేశారు. భైంసా మున్సిపాలిటీలో 8525, కుభీర్ మండలంలో 10,822, దిలావర్‌పూర్ మండలంలో 4480, నిర్మల్ మున్సిపాలిటీలో 15,141, నర్సాపూర్ మండలంలో 5180, తానూర్ మండలంలో 9891, సోన్ మండలంలో 5397, ముథోల్ మండలంలో 7634, ఖానాపూర్ మండలంలో 6847, కడెం మండలంలో 9190, ఖానాపూర్ మున్సిపాలిటీలో 3409, బాసర మండలంలో 4703, దస్తూరాబాద్ మండలంలో 4208, లోకేశ్వరం మండలంలో 7824, లక్ష్మణచాంద మండలంలో 6772, భైంసా మండలంలో 10,473, సారంగాపూర్ మండలంలో 11,651, నిర్మల్ రూరల్ మండలంలో 6837, మామడ మండలంలో 8994, కుంటాల మండలంలో 6199, పెంబి మండలంలో 4272ల దరఖాస్తుల సర్వే ఇప్పటి వరకు పూర్తయినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు.

ప్రత్యేకంగా ప్రాజెక్టు డైరెక్టర్ నియామకం

కాగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు గాను జిల్లాకు ప్రత్యేకంగా ఓ ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించారు. ఈ ప్రాజెక్టు డైరెక్టర్ ఆధ్వర్యంలో మొత్తం పర్యవేక్షణ, బిల్లుల చెల్లింపు లాంటి వ్యవహారాలన్నీ కొనసాగనున్నాయి. పీడీతో పాటు ఇద్దరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు, మరో ముగ్గురు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లను కూడా నియమించారు. ప్రస్తుతం స్థానికంగా అందుబాటులో ఉన్న సిబ్బందితో సర్వేను కొనసాగిస్తున్నా క్షేత్రస్థాయి పనులను పర్యవేక్షించేందుకు మాత్రం సాంకేతిక అనుభవం ఉన్న సిబ్బంది అవసరం కానుంది. దీని కోసం గతంలో ఇందిరమ్మ పథకం కింద పని చేసిన వర్క్ ఇన్‌స్పెక్టర్‌ల సేవలను వినియోగించుకోవాలని భావిస్తున్నారు. దీనిపై అధికారికంగా స్పష్టమైన ఆదేశాలు జారీకానప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం గతంలో పని చేసిన వర్క్ ఇన్‌స్పెక్టర్‌ల జాబితాలను సేకరించడంలో నిమగ్నమయ్యారు. వీరందరి జాబితాను సిద్ధం చేసుకొని ప్రభుత్వ ఆదేశాలు జారీ కాగానే వీరందరిని పునర్ నియామకం చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిస్థితి దయనీయం

కాగా గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిస్థితి చాలా చోట్ల ఇప్పటికీ దయనీయంగా మారిందంటున్నారు. జిల్లాకు 6686 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు కాగా ఇందులో 5704 ఇళ్లకు పరిపాలనాపరమైన అనుమతులు లభించాయి. ఇందులో 4690 ఇళ్లకు అధికారులు టెండర్‌ల ప్రక్రియను చేపట్టారు. ఇప్పటి వరకు 3976 ఇళ్లు పూర్తి కాగా ఇందులో నుంచి 1176 ఇళ్లల్లో అర్హులైన లబ్ధిదారులు గృహ ప్రవేశం చేశారు. దీని కోసం గానూ రాష్ట్ర ప్రభుత్వం 212.66 కోట్లను మంజూరు చేసింది. అయితే మిగతా ఇళ్ల కోసం లబ్ధిదారులు అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు.



పకడ్బందీగా నిర్మల్ ఉత్సవాలు నిర్వహించండి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముథోల్ శాసనసభ్యులు రామారావు పటేల్‌తో కలిసి నిర్మల్ ఉత్సవాల కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 5, 6, 7వ తేదీల్లో మూడు రోజుల పాటు జరగబోయే నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాలను జిల్లా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా నిర్వహించాలని ఆదేశించారు. అధికారులంతా శాఖల వారీగా కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి కార్యక్రమం విజయవంతానికి కృషిచేయాలన్నారు. . అనంతరం ముథోల్ శాసన సభ్యులు రామారావు పటేల్ మాట్లాడుతూ... నిర్మల్ ఉత్సవాల పేరిట కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమ విజయ వంతానికి తమవంతు సహకారం అందిస్తా మన్నారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని తెలిపారు. సమావేశంలో అద నపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్‌కుమార్, అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ సత్యం, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల్ ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

నిర్మల్ ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమా ర్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడి యంలో ఈ నెల 5, 6, 7 తేదీల్లో నిర్వహిం చనున్న నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. స్టేజ్, స్టాళ్లు, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. స్టాళ్లు, స్టేజ్ ఏర్పాటు చేయబోయే ప్రదేశాలను పరిశీలించారు. వాహనాల పార్కింగ్‌కు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డీవో రత్న కళ్యాణి, డీఆర్‌డీవో విజయలక్ష్మి, డీవైఎస్‌వో శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, తహసీల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి కృషి చేయండి

- కలెక్టర్ అభిలాష అభినవ్


కలెక్టర్‌కు పూల మొక్క అందజేస్తున్న అదనపు ఎస్పీ

నిర్మల్ అర్బన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : నూతన సంవత్సరంలో నిర్మల్ జిల్లా మరింత ప్రగతి సాధించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకాక్షించారు. అన్ని రంగాల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు అందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా అధికారులు, పలు కార్యాలయాల సిబ్బంది కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలిసి పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులు, కార్యాలయాల సిబ్బందితో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అధికారులు నూతన సంవత్సరంలో కొత్త ఉత్సాహంతో ముందుకెళ్లాలని తెలిపారు. అధికారులు, సిబ్బందికి కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. కలెక్టర్‌ను కలిసేందుకు వచ్చిన వారందరూ నోట్ బుక్కులు తీసుకురాగా, కలెక్టర్ వాటిని వసతి గృహాల విద్యార్థులకు పంపిణీ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

కలెక్టర్‌ను కలిసిన నిర్మల్ అదనపు ఎస్పీ

నిర్మల్‌కు నూతనంగా సబ్ డివిజన్ అదనపు ఎస్పీగా నియమితులైన రాజేష్ మీనా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

'నూతన' వేడుకల కోసం చోరీ

- నాగదేవత ఆలయ చోరీ కేసులో ఇద్దరి అరెస్టు.. రిమాండ్
- రెండు రోజుల వ్యవధిలో కేసును ఛేదించిన పోలీసులు
- సీసీ ఫుటేజ్, దుస్తులకు అంటిన కుంకుమ, పసుపుతో దొంగల గుర్తింపు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ డా.జానకీ షర్మిల


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ డా. జానకీ షర్మిల

భైంసా, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కేంద్రమైన భైంసా పట్టణ శివారు ప్రాంతంలోని బోకర్ రోడ్డుమార్గంలో గల నాగదేవత ఆలయంలో చోటుచేసుకున్న చోరీ ఘటన కేసును పోలీసు శాఖ ఛేదించింది. మూడురోజుల క్రితం జరిగిన చోరీకేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసుశాఖ 48 గంటల వ్యవధిలోపే చోరీకి పాల్పడిన దొంగలను గుర్తించి పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ డా.జానకీషర్మిల గురువారం భైంసాలోని తన క్యాంపు కార్యాలయంలో ఏఎస్పీ అవినాష్‌కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి సంబంధిత కేసు వివరాలు వెల్లడించారు. ఎస్పీ తెలిపిన కథనం ప్రకారం.. భైంసా మండలం చుచుంద్ గ్రామానికి చెందిన గడ్‌పాలే సంగరతన్ (27), షానే విశాల్ (24)లు కూలీ పనులు చేస్తూ జీవనం గడుపుతున్నారు. మిత్రులైన వీరిద్దరు మద్యం సేవిస్తూ జల్సాలకు అలవాటు పడ్డారు. ఇందుకు డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు. దీనికి తోడు నూతన సంవత్సర వేడుకల విందు కోసం డబ్బులు లేకపోవడంతో భైంసా శివారులోని బోకర్ రోడ్డు మార్గంలో గల నాగదేవత ఆలయంలో చోరీకి పాల్పడ్డారు. సోమవారం అర్ధరాత్రి వేళలో వీరిద్దరు నాగదేవత ఆలయానికి చేరుకొని ప్రవేశమార్గం తలుపులు పగులకొట్టి లోనికి వెళ్లి చోరీకి పాల్పడ్డారు. ఆలయ హుండీ పగులకొట్టి అందులోని కానుకలతో పాటు గంటలను అపహరించుకొని పారిపోయారు. సంబంధిత విషయంలో నాగదేవత ఆలయ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసిన పోలీసులు ప్రతిష్టాత్మకంగా వ్యవహరించి దొంగలను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి చోరీ చేసిన గుడిలోని గంటలను స్వాధీనపరుచుకున్నారు. బుదవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

● దొంగల గుర్తింపు జరిగిందిలా...

నాగదేవత ఆలయంలో చోరీకి పాల్పడుతున్న సమయంలో ఇద్దరు ధరించిన దుస్తులకు పసుపు, కుంకుమలు అంటుకున్నాయి. వాటిని గుర్తించని వారు అవే దుస్తులతో మంగళవారం ఉదయం వేళలో భైంసా పట్టణంలో వివిధ ప్రాంతాల్లో సంచరించారు. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో హుండీలో నుంచి అపహరించుకువచ్చిన నాణేలు లెక్కపెట్టుకోవడం పలువురు చూశారు. సంబంధిత సమాచారం అందుకున్న భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ నేతృత్వంలో టౌన్ సీఐ గోపినాథ్, ఎస్ఐ శ్రీనివాస్‌ల సారధ్యంలోని పోలీసులు బృందాలు వారిద్దరి కదలికలపై నిఘా పెట్టారు. అంతేకాకుండా మంగళవారం ఉదయం వేళలో నాందేడ్ రోడ్డు మార్గం మీదుగా భైంసా పట్టణంలోకి వచ్చే ప్రాంతంలో గల సీసీ కెమెరాల ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందులో వీరద్దరిని గుర్తించి చోరీకి పాల్పడ్డట్లుగా నిర్ధారణ చేసుకొని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లుగా అంగీకరించారు. ప్రతిష్టాత్మకమైన కేసును రెండు రోజుల వ్యవధిలో ఛేదించిన భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, సీఐ గోపినాథ్, ఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, పోలీసు కానిస్టేబుళ్లు ప్రమోద్, అంబదాస్, సుభాష్, శివరాజ్, హోమ్‌గార్డు గంగారావ్‌లను ఎస్పీ డా.జానకీషర్మిల ఈ సందర్భంగా అభినందించారు.

పోలీసు ప్రజావాణిని వినియోగించుకోవాలి

డివిజన్ పరిధిలోని ప్రాంతవాసులు సౌకర్యార్థం భైంసాలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రతి బుధవారం పోలీసు గ్రీవేన్స్ డే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లుగా జిల్లా ఎస్పీ డా.జానకీ షర్మిల వెల్లడించారు. గురువారం భైంసాలో గ్రీవేన్స్ డే నిర్వాహణ విషయాలను వెల్లడించారు. ఇక నుంచి ప్రతి బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు భైంసాలోని పాత రూరల్ పోలీసు స్టేషన్ అవరణలో ఏర్పాటు చేసిన క్యాంప్ కార్యాలయంలో గ్రీవేన్స్ డే కొనసాగుతుందని వివరించారు. డివిజన్ పరిధిలో అన్ని ప్రాంతాలవాసులు తమ సమస్యలు,కేసుల విషయంలో గ్రీవేన్స్‌డే సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చోరీ కేసును ఛేధించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ డా.జానకీ షర్మిల రివార్డులను అందచేశారు.

రెండోరోజుకు చేరిన సివిల్ సప్లయ్ హమాలీల సమ్మె



శిబిరం వద్ద నిరసన ప్రదర్శన చేపడుతున్న హమాలీలు

భైంసా, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సివిల్ సప్లై హమాలీలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం రెండోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా భైంసాలోని మండల లెవల్ స్టాకిస్ట్ పాయింట్ వద్ద ఏర్పాటు చేసుకున్న సమ్మె శిబిరంలో హమాలీలు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హమాలీ యూనియన్ భైంసా డివిజన్ ప్రతినిదులు మాట్లాడుతూ అపరిష్కృతంగానున్న తమ సమస్యలను కాలయాపనకు తావులేకుండా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రెండున్నరనెలల క్రితం జరిగిన ఒప్పందాలన్నింటినీ అమలు పరచాలన్నారు. ఇదే ప్రకారం హమాలీ రేట్లను పెంచాలన్నారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ, డిమాండ్లు నెరవేరేంత వరకూ సమ్మె నిరవధికంగా కొనసాగుతుందని వెల్లడించారు.

దీక్షా శిబిరంలో ఉపాధ్యాయురాలికి అస్వస్థత


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీచర్

నిర్మల్ రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : సమగ్రశిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 24 రోజులుగా ఉద్యోగ ఉపాధ్యాయులు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. కాగా గురువారం దీక్ష చేసేందుకు వచ్చిన సీఆర్‌టీ ఉపాధ్యాయురాలు పద్మ అస్వస్థతకు గురై శిబిరంలో పడిపోయారు. దీంతో ఆమెను తోటి ఉద్యోగులు పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు : సీఐ

ముథోల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని ముథోల్ సీఐ మల్లేష్ అన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లో గురువారం సీసీ కెమెరాల ఏర్పాటుపై వ్యాపారస్తులు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగు పడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, చోరీల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, బస్టాండ్, చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. హోటళ్లు, స్వీట్‌హోమ్స్ వ్యాపార సముదాయాల నిర్వాహకులు తమ తమ దుకాణాల్లో భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముథోల్ ఎస్సై సంజీవ్‌కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


సీసీ కెమెరాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ మల్లేష్

ఫటా..ఫట్...

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా చేపడుతున్నాం

'ఆంధ్రజ్యోతి'తో ముథోల్ ఎంపీడీవో శివకుమార్



ఆంధ్రజ్యోతి: మండలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఏవిధంగా చేపడుతున్నారు? ఎంత శాతం పూర్తి చేశారు?

ఎంపీడీవో: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా చేపడుతున్నాం.మండలంలోని 19 గ్రామ పంచాయతీలు గాను 24 గ్రామాల్లో 9,374 ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన దరఖాస్తులకు గాను ఇదివరకు 83 శాతం సర్వే పూర్తి చేశాం.7,863 ఇళ్లసర్వే పకడ్బందీగా పారదర్శకంగా చేపట్టాము. 28మంది సిబ్బందితో క్షేత్ర స్థాయిలో వెళ్లి ఈ సర్వేపూర్తిచేశాం.త్వరలో100శాతం పూర్తి చేస్తాం.

ఆంధ్రజ్యోతి:గ్రామాల్లో పారిశుధ్యంపై ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఎంపీడీవో:గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. ఒక పక్క ఇందిరమ్మ సర్వే చేస్తే మరో పక్క పారిశుధ్యంపై కూడా దృష్టి సారిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పల్లె ప్రగతి పనుల నిర్వహణ ఏ విధంగా జరుగుతుంది...?

ఎంపీడీవో:గ్రామాల్లో పల్లెప్రగతి పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.ఈ సందర్భంగా సిబ్బందికి సలహా, సూచనలు చేస్తూ ముందుకెళ్తున్నాం.

● (ఆంధ్రజ్యోతి, ముథోల్)

18వ రోజుకు చేరిన సీఆర్టీల సమ్మె

ఉట్నూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి):గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, ఏకో ఉపాధ్యాయ పాఠశాలల్లో పని చేస్తున్న సీఆర్టీలో సమ్మె ప్రారంభించి 18వ రోజుకు చేరింది. గురువారం ఉట్నూర్ ఐటీడీఏ ముందు సీఆర్టీలు చేపట్టిన సమ్మెకు పలు రాజకీయ పార్టీల నాయకులతో పాటు ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు జాదవ్‌కపిల్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్రనాయకులు భరత్‌చౌహాన్ తదితరులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గోడంశ్రీనివాస్,యు.రమేష్,వంశీకృష్ణ కమలాకర్, వినంతరావు, రామచందర్, విద్యారాణి, సురేఖ, జ్యోతి, విజేష్, శంకర్, బాపురావ్, శ్రీనివాస్, మునినాయక్ తదితరులు పాల్గొన్నారు.

బోథ్ గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా శివకృష్ణ

ఆదిలాబాద్‌అర్బన్/ఆదిలాబాద్ రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్‌లోని బోథ్ గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ శివకృష్ణను నియమిస్తూ టీజీటీడబ్ల్యూఆర్ఈఐ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా గురువారం ఆయన ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు కళాశాల సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ శివకృష్ణ కెమిస్ట్రీ లెక్చరర్‌గా విధులు నిర్వహించే వారు.

నష్ట పరిహారం చెక్కును అందించిన ఎమ్మెల్యే

ఉట్నూర్, జనవరి2 (ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ మండలంలోని వంకతుమ్మ(బి) అడవుల్లో ఇటీవల పెద్దపులి దాడిలో మృతి చెందిన ఆవు యజమానికి అటవి శాఖ నష్ట పరిహారం మంజూరు చేసింది. ఆవు యజమాని రైతు చాహాకటి జంగుకు ఈ మేరకు రూ.40వేల నష్ట పరిహారం చెక్కును ఖానాపూర్ ఎమ్మెల్యే వైల్డ్ లైఫ్ బోర్డు మెంబర్ బొజ్జుపటేల్ ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో బీర్సాయిపేట్, ఎఫ్ఆర్ఓ అరుణ, కవ్వాల్ టైగర్‌జోన్ డిప్యూటీ రేంజర్ సీతారాం, బీట్ ఆఫీసర్లు కోసేరావ్; రాజకుమార్ తదితరులు ఉన్నారు.

భారతి మల్టీపర్పస్ ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ

ఆదిలాబాద్ రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : గత నెల నుంచి మూడు నెలలు అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 35 మంది విద్యార్థులు శిక్షణ నిమిత్తం వచ్చారు. వారికి 10 సెంటర్‌లకు ముగ్గురి చొప్పున నెల రోజు పంపడం జరిగింది. మళ్లీ వారికి సబ్ సెంటర్ మార్చడం వారు నెలలో ఏమి నేర్చుకొన్నారో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ సూచన మేరకు హెల్త్ సూపర్ బొమ్మెత సుభాష్ వారికి తగిన సలహాలు, సూచనలు చేయడం తోపాటు నేర్చుకున్నవి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శకుంతల, ప్రేమ్ సింగ్, హెల్త్ అసిస్టెంట్ ట్రైనింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన టాటా ఏసీ వాహనం

నర్సాపూర్(జి), జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ముందర మూల మలుపు వద్ద గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. నిర్మల్ నుండి భైంసా వైపు వెళ్తున్న టాటా ఏసీ వాహనం ద్విచక్ర వాహనంపై రోడ్డు క్రాస్ చేసి ఆసుపత్రికి వెళ్తున్న సంతోష్‌ను టాటా ఏసీ వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు, పోలీసులు సంతోష్‌ను ఆసుపత్రికి తరలించారు. టాటా ఏసీ వాహనం అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతున్న డ్రైవర్‌ను స్థానికులు దేహశుద్ధి చేశారు.

మహారాష్ట్ర కిన్వట్ మాజీ ఎమ్మెల్యే మృతి పట్ల సంతాపం

బోథ్,జనవరి2(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్రలోని కిన్వాట్ తాలూకా మాజీ ఎమ్మెల్యే ప్రదీప్ నాయక్ ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎంపీ గోడాన్ నగేష్ గురువారం ఆయన స్వగ్రామమైన దౌలీతాండకు వెళ్లి మృతదేహానికి పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు. ఆయన ఎమ్మెల్యేగా బోథ్ నియోజకవర్గానికి మంచి సంబంధాలు కలిగి ఉండేవారు ఉన్నారు. ఆయన మృతి తీరనిలోటని పేర్కొన్నారు. ఎంపీ వెంట తాంసి మాజీ జడ్పీటీసీ తాటిపల్లి రాజు, వామన్గితే, కనపర్తి చంద్రకాంత్, దక్కన్ గ్రామీణ బ్యాంక్ మాజీ మేనేజర్ చౌహాన్, వినాయక రావు తదితరులు ఉన్నారు.

గాదిగూడ సహకార సంఘ ఏర్పాటుకు తీర్మానం

నార్నూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కొత్తగా ఏర్పాటైన మండలాల్లో సహకార సంఘాలు లేకపోవడంతో ఆయా మండలాల రైతులు ఇతర మండలాల్లోని సొసైటీలకు వెళ్లాల్సి వస్తోంది. వివిధ పనుల నిమిత్తం వెళ్లే రైతులు ఇబ్బదులు పడతున్న సందర్భంగా ఈ అంశాల దృష్ట్యా ప్రభుత్వాలు మెరుగైన సేవలు అందించేలా ఇక ముందు కొత్త సొసైటీ ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో గురువారం నార్నూర్ మండల కేంద్రంలో పాక్స్ ఇన్‌చార్జి చైర్మన్ సురేష్ ఆడే అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.అనంతరం అట్టి తీర్మానం కాపీని అధికారులు నవీనకల సుజాత ఉట్నూర్ బ్యాంక్‌మేనేజర్ కిరణ్‌కు అందజేశారు. సమావే శంలో ఉమ్మడిమండల సభ్యులు,సీఈఓ,గణేష్‌ఆడే,సూర్యవంశీ,ఉపేందర్ పాల్గొన్నారు.

మద్యానికి బానిసై యువకుడి మృతి

బజార్‌హత్నూర్,జనవరి,(ఆంధ్రజ్యోతి)2:మద్యానికి బానిసైయువకుడు పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంగటన మండలంలో చోటు చేసు కుంది. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గిర్నూర్ గ్రామానికి చెందిన షారుఖ్(28) యువకుడు మద్యానిక బానిసై పురుగు మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడని యువకుని తండ్రి ఫకీర్‌అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.మృతునికి భార్యఇద్దరు పిల్లలున్నారు.

మద్యం తాగి వాహనాలు నడపరాదు

లోకేశ్వరం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : లోకేశ్వరం మండలంలోని మన్మథ్ ఎక్స్ రోడ్డు వద్ద గురువారం లోకేశ్వరం ఏఎస్సై దిగంబర్, వారి సిబ్బంది వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్వరం ఏఎస్సై దిగంబర్ మాటాడుతూ... వాహనదారులు నిజ ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటిస్తూ హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. ఒకవేళ మద్యం తాగి వాహనాలు నడిపినట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

బస్సు, ద్విచక్రవాహనం ఢీ

ముథోల్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): ముథోల్ మండలంలోని వెంకటాపూర్ - చించాల గ్రామాల మధ్యన గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం... మండలంలోని చించాల గ్రామానికి చెందిన దుడ్డు ఆనంద్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై తన చేను నుంచి తిరిగి ఇంటి వైపు వస్తుండగా వెంకటాపూర్ సమీపంలో రోడ్డు ఎక్కే క్రమంలో తరోడా నుంచి ఎడ్‌బిడ్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఆనంద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108కు సమాచారం ఇవ్వడంతో చికిత్స నిమిత్తం తీవ్ర గాయాలైన క్షతగాత్రుడిని భైంసా ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని ముథోల్ ఎస్సై సంజీవ్ కుమార్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

సమస్యలు పరిష్కరించాలని హమాలీల సమ్మె

ఉట్నూర్, జనవరి2 (ఆంధ్రజ్యోతి): పౌరసరఫరాల కమిషనర్ హమాలీలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలంటూ ఉట్నూర్ మండల కేంద్రంలోని పౌర సరఫరాల గిడ్డంగి వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీలు సమ్మె ప్రారంభించారు. ఉట్నూర్ మండల కేంద్రంలో గురువారం నుంచి చేపట్టిన సమ్మె సందర్భంగా హమాలీల సంఘం అధ్యక్షుడు మచ్చరమేష్ మాట్లాడుతూ గతంలో సమ్మె చేసిన సందర్భంగా ధరలు పెంచుతు కమిషనర్ హామీ ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల హమాలీల యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నామని గతంలో ఒప్పందం ప్రకారం మొత్తం జీవో విడుదల చేయాలని, క్వింటాల్‌కు రూ.26 నుంచి రూ.29 పెరిగిన రేట్లు ఇవ్వాలని, హమాలీ కార్మికులకు, స్వీపర్‌లకు రూ.10లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు అలీ, మజార్, సర్దార్, ఇమ్రాన్,అమృత,మహేశ్,సల్మాన్,శ్రీకాంత్,షారుఖ్ తదితరులున్నారు.

బోథ్:గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బుధవారం నుంచి సివిల్ సప్లై హమాలీలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి. గతంలో కమిషనర్‌తో జరిగిన చర్చల్లో తీసుకున్న నిర్ణయాలు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. అంతేగాక క్వింటాల్‌కు రూ.26 నుంచి 29లకు హమాలీ రేట్లు పెం చాలని పేర్కొన్నారు. హమాలీలకు స్వీపర్లకు 10 లక్షల బీమా వర్తింపజే యాలని



ఉట్నూర్ పౌరసరఫరాల గిడ్డంగి వద్ద సమ్మె చేస్తున్న హమాలీలు

పేర్కొన్నారు. కాగా ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మెను విరమించేది లేదని హమాలీలు పేర్కొన్నారు. దీక్షలో బోథ్ మండల కేంద్రానికి చెందిన సివిల్ సప్లై హమాలీలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బైల్ బజార్ సివిల్ సప్లై గోడౌన్ ముందు సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మె 2వ రోజుకు చేరుకుంది. సమ్మెలో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. గతంలో సివిల్ సప్లై కమిషనర్ కార్మికులతో ఒప్పుకున్న ప్రకారం జీఓ అమలు చేయక పోవడం శోచనీయం అన్నారు. పెరిగిన రేట్ల జీఓ అమలు చేయకపోవడం వెనుక ఉన్న మతాలబు కార్మికులకు అర్థం కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలకు, విద్యార్థులకు, అంగన్‌వాడీ సెంటర్లకు ఎండీఎం పిల్లలకు జరుగుతున్న ఇబ్బందులకు కారణం కమిషనరే అన్నారు. రేట్ల ఒప్పంద జీఓ 4 నెలలు అయిన అమలు చేయకపోవడం ఏంటని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలతో సహా ఒప్పంద జీఓను అమలు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించి కార్మికులకు రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించకపోతే సమ్మె నిరంతరంగా కొనసాగుతుందని ఆయన పత్రిక ముఖంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు.

జైనథ్: తెలంగాణ రాష్ట్రంలో సివిల్ సప్లయి హమాలీ కార్మికులు డిమాండ్‌లను పరిష్కరించాలని చేపడుతున్న నిరవధిక దీక్షలు మండల కేంద్రమైన జైనథ్‌లో గోదాం ముందు చేపడుతున్న నిరవధిక దీక్షలు గురువారంలో రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సివిల్ సప్లయి హమాలీల కార్మికుల సంఘం జైనథ్ మండల అధ్యక్షులు ఈర్ల పొచ్చన్న మాట్లాడుతూ డిమాండ్‌లు నేరవేర్చే వరకు నిరవధిక దీక్షలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కోవ గోవింద్, అన్నెల రాజలింగు, సులేగలలక్ష్మి, లక్ష్మికాంత్, అన్నెల రాజన్న, సాకొపెల్లి దేవిదాస్, అన్నెల వెంకటి, నడిపెన్న, తొగరి అడెల్లుతో పాటు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని రూరల్ మండల వ్యక్తికే ఇవ్వాలి

● తుడుం దెబ్బ డివిజన్ అధ్యక్షుడు జంగు పటేల్

ఆదిలాబాద్ రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఆదిలాబాద్ రూరల్ మండల వ్యక్తికే కేటాయించాలని మాజీ వైస్ ఎంపీపీ, తుడుం దెబ్బ డివిజన్ అధ్యకుడు జంగు పటేల్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ పదవి కోసం ఆదిలాబాద్ పరిధిలోని మండల వ్యక్తులకు ఇవ్వాలని వివిధ సంఘాల నుంచి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డిని విన్నవించారు. ఆదిలాబాద్ మండల వాసుల గోడు పట్టించుకోవాలని, మండల వ్యక్తులు జైనథ్ మండల వ్యక్తులకు కట్టబెట్టాలని కొందరు ప్రయత్నిస్తున్నారని జైనథ్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఉన్నది కానీ మరల కూడా ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కూడా వ్యక్తులకు ఇస్తే మా ఆదిలాబాద్ మండలానికి అన్యాయం చేసిన వాళ్ల అవుతారని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పని చేసిన వాళ్లకు అవకాశం ఇవ్వాలన్నారు. జైనథ్ మండల వ్యక్తులకు ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్తే మార్కెట్‌లో రెండు వేల మందితో ఆవాసుల కులాల గోండు తెగలు, ఆదిలాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులతో మార్కెట్ కమిటీ ముట్టడిస్తామని తెలిపారు. పార్టీకి వ్యతిరేకం వెళ్లం కానీ తమ మండల హక్కులను అడుగుతున్నామన్నారు.

పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నర్సాపూర్(జి), జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మం డల తహసీల్దార్ సోమ శ్రీనివాస్ 2025 సంవత్సరానికి సంబంధించిన పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్, మండల విద్యాధికారి కిషన్ రావు, మండల అధ్య క్షుడు గంగాచరణ్, మండల ప్రధాన కార్యదర్శి ఏ. రాజేశ్వర్, రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షుడు ఎన్. లక్ష్మారెడ్డి, ఎన్. లక్ష్మన్న, జిల్లా కార్యదర్శి డి. చంద్ర శేఖర్, అసోసియేట్ అధ్యక్షులు కే. గంగాధర్, కార్యదర్శి శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలు పావని, ఉపాధ్యాయులు సి. భూమేశ్వర్, ఎస్. భూమేష్, ఎన్. వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ముథోల్: మండలంలోని ఎడ్‌బిడ్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ నందు గురువారం ముథోల్ మండల విద్యాధికారి రమణారెడ్డి ఆధ్వర్యంలో పీఆర్టీయూ కాల సూచిక 2025 ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహచార్యులు, ముథోల్ ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు, పీఆర్టీయూ రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుంటాల: మండల కేంద్రం కుంటాల హైస్కూల్‌లో గురువారం పీఆర్టీయూ టీఎస్ 2025 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ క్యాక్రమంలో మండల విద్యాధికారి ముత్యం, పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంబకంటి సతీష్, కొండ ప్రవీణ్, జిల్లా సభ్యులు, రాష్ట్ర సభ్యులు కార్గాం మోహన్, సక్రపు గజేందర్, సగ్గం గంగాధర్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

బజార్‌హత్నూర్: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఎంఈఓ కిషన్ గుప్త ఆధ్వర్యంలో టీఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ ప్రతీ సమస్యను పరిష్కరిస్తూ ఉపాధ్యాయులకు వెన్నుదన్నుగానిలుస్తున్న టీఎస్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నర్సాపూర్(జి) తహసీల్దార్ సోమ శ్రీనివాస్

యూటిఎఫ్ ఆధ్వర్యంలో వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని ఎంఈవో కిషన్ గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం భూమన్న, మండల టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షుడు మల్లయ్య, సీనియర్ నాయకుడు బాపురావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో మండల తహసీల్దార్ సోమ శ్రీనివాస్ 2025 సంవత్సరానికి సంబంధించిన పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, మండల విద్యాధికారి కిషన్ రావు, మండల అధ్యక్షుడు గంగాచరణ్, మండల ప్రధాన కార్యదర్శి ఏ. రాజేశ్వర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎన్.లక్ష్మారెడ్డి, ఎన్. లక్ష్మన్న, జిల్లా కార్యదర్శి డి. చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షులు కే. గంగాధర్, కార్యదర్శి శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలు పావని, ఉపాధ్యాయులు సి. భూమేశ్వర్, ఎస్. భూమేష్, ఎన్. వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

నేరడిగొండ, జనవరి2 (ఆంధ్రజ్యోతి): పీఆర్టీయూ టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్లను బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ఆవిష్కరించారు. గురువారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో సంఘం సభ్యులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యబోధన చేసి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కటుకూరి గంగాధర్,ప్రధానకార్యదర్శిశ్రీనివాస్‌గౌడ్, అసోసియేట్ అధ్యక్షుడు బిక్కులాల్, కార్యదర్శి తానాజి, మహిళ అధ్యక్షురాలు మల్లీశ్వరి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గంగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రామ్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుభాష్‌జాదవ్, రాష్ట్ర కార్యదర్శులు గంగాసింగ్, రమేష్ వెంకటరమణ, శైలేందర్, చంద్రశేఖర్, జితేందర్, సభ్యులు పాల్గొన్నారు.

● కుప్టిలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని కుప్టి గ్రామంలో గల కేసీఆర్ పార్కులో బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నూతన సంవత్సరం కేసీఆర్ పార్కులో మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సామాజిక కార్యకర్త గంగయ్య ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఇదిలా ఉండగా కుమారి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కమలాకర్‌రెడ్డి అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన నివాసానికి చేరుకొని ఆరోగ్య పరిస్థితిని అడిగి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

తెలుసుకున్నారు.ఎమ్మెల్యే వెంట నాయకులు, కార్యకర్తలున్నారు.

● బోర్లు వేయించి ఆదుకోవాలి

భీంపూర్:బోర్లువేయించి తమను ఆదుకోవాలని మండలంలోని పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన 56మంది దళితబస్తీ లబ్ధిదారులు కోరారు.గురువారం బోథ్‌ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌ను ఆయననివాసంలో కలిసి సమ స్యను వివరించారు.నీటిసౌకర్యం కల్పిస్తే రెండుపంటలు వేసేందుకు వీ లుంటుందన్నారు.నీరులేక పంటలు ఎండిపోతున్నాయన్నారు.అలాగేరోడ్లు లేని పొలాలకు రోడ్డుసౌకర్యం కల్పించాలని కోరారు. కలిసిన వారిలో అనిల్ జాదవ్ యువసేన అధ్యక్షులు షేక్‌ఆఫ్రోజ్, రాజలింగు, వెంకటి, పోశెట్టి ఉన్నారు.

మల్లాపూర్ శివాలయంలో నాగుపాము



మల్లాపూర్ శివాలయంలోని శివలింగం మీద నాగుపాము

● ఆశ్చర్యంతో తిలకించిన గ్రామస్తులు

లక్ష్మణచాంద, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం మల్లాపూర్‌లో గల శివాలయంలోని శివలింగంపై గురువారం నాగుపాము కనిపించింది. సమీప ప్రాంతంలో నుంచి వచ్చిన నాగుపాము అల యంలోకి వెళ్లి శివలింగం పైకి చేరింది. దీంతో భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి తరలొచ్చి.. ఆశ్చర్యంగా తిలకించారు. ఈ దృశ్యాన్ని స్థానికులు తమ మొబైల్ లలో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్ అయ్యింది.

గణిత ఉపాధ్యాయుడికి సన్మానం

నిర్మల్‌కల్చరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఎస్‌ఈఆర్‌టీ నిర్వహించిన గణితం ద్వారా పైథాన్ నేర్చుకుందాంపై ప్రజెంటేషన్ ఇచ్చి అవార్డు సాధించిన ఉపాధ్యాయుడు మునీందర్ రాజును గురువారం ఈద్గామ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నీరజ రాణి సన్మానించారు. గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి సొంత ఖర్చులతో బహుమతులు అందజేసిన మునీందర్ రాజును అభినందించారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్‌రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆదిలాబాద్‌లో ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్ అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ జె.సంగీత ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పీజీ సంబంధిత సబ్జెక్టులో కనీసం55శాతం మార్కు లు కలిగి ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉన్న అర్హులేనన్నారు. నెట్,సెట్,పీహెచ్‌డీ కలిగిన అభ్యర్థులకు ప్రా ధాన్యత ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సంబంధిత ధ్రువ పత్రాలతో జనవరి 4వ తేదీ, శనివారంలోగా కళాశాలలో దరఖాస్తులు సమర్పించి, 6వ తేదీ సోమవారం జరిగే డెమోకు ఒరిజినల్ ధ్రువప త్రాలతో హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిర్మల్ రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్ మండలంలోని బీర్నంది, కడెం మండలంలోని లింగాపూర్ సబ్ స్టేషన్ల పరిధిలో వచ్చే గ్రామా లకు నెలవారి మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారి ఎం. రాంసింగ్ తెలిపారు.

మహిళలకు అవగాహన

కుంటాల, జనవరి 2: (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కల్లూరు గ్రామంలో గల దత్త వెంకట సాయి ఆలయానికి ప్రతీ గురువారం, లోకేశ్వరం, కుంటాల, దిలావర్‌పూర్, నర్సాపూర్ (జీ) మండలాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో పాదయాత్రగా వస్తున్నారు. అయితే వారికి ఎస్సై భాస్కర చారి సైబర్ నేరాలు, చైన్ స్నాచింగ్‌పై అవగాహన కల్పించారు. కాలినడకన వచ్చే సమయంలో గుంపు గుంపులుగా రావాలని, ఒకరిద్దరు రాకూడదని, కాలినడకన వచ్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అంతేగాకుండా సైబర్ నేరాలు ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ లాంటివి అడిగితే చెప్పకూడదని సూచించారు.

కొనసాగుతున్న మహాయాగం



మహాయాగంలో పాల్గొన్న భక్తులు

మావల/ఆదిలాబాద్ రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం శ్రీవైష్ణవ ఆయుత చండీ అతిరుద్రం మహాయాగం వైభవంగా కొనసాగుతోంది. ఈమహాయాగంలో గురువారం తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీకృష్ణ చైతన్య నంద స్వామిజీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న హోమాది కార్యక్రమాల్లో మహా గణపతి హోమం, గోపూజ, నవగ్రహ హోమం తదితర కార్యక్రమాల్లో పాల్గొని ఈమేరకు పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులు రచన, చిట్యాల జగదీ శ్వర్ రెడ్డి, సుహాసినిరెడ్డి, చింతావర్ దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయిపూలే జయంతిని విజయవంతం చేయండి

తలమడుగు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని జనవరి 3న శుక్రవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలు, బహుజన కుల సంఘాలు, మాలి కులస్తులు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకొని విజయవంతం చేయాలని అఖిల భారతీయ మాలీ మహ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పేటకులే పిలుపునిచ్చారు. అఖిల భారతీయ మాలి మహా సంఘం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆవరణలో గల పూలే దంపతుల విగ్రహాల ముందు ఉదయం ఎనిమిది గంటలకు కార్యక్రమం ఉంటుందని, అలాగే తలమడుగు మండలం సుంకిడి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు కృషి

● టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి



టూరిజం చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ జడ్పీటీసీ

తలమడుగు , జనవరి 2 (ఆంధ్రజ్యోతి): అందమైన అడవుల జిల్లా ఆదిలాబాద్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.వెంటనే స్పందించిన చైర్మన్ త్వరలోనే ఆదిలాబాద్ జిల్లాకు వస్తానని పర్యాటక ప్రాంతా లను పరిశీలించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

బోథ్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని వివోఏల సంఘం మండల అధ్యక్షులు ఎన్. స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వివోఏల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్. స్వామి, కార్యదర్శిగా ఎం. శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోశాధికారిగా రంజిత్ కుమార్, సహాయ కార్యదర్శిగా మధుసూదన్‌లను ఎన్నుకున్నారు. అంతేగాక సోనాల మండ లం ఏర్పడడంతో మండల కమిటీ సైతం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పవర్ శ్యామ్ రావు, కార్యదర్శిగా బత్తుల రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాణిక్ రావు, సహాయ కార్యదర్శిగా సంగ్రామ్, కోశాధికారిగా నాగమణిలను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారు సంఘం పటిష్టత కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

హక్కుల సాధనకు ముందుంటాం

● పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కొమ్ముకృష్ణకుమార్

జైనథ్, జనవరి2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆదిలాబాద్ జిల్లాలో ఉపాధ్యాయ హక్కుల సాధనకు ఎల్లప్పుడు ముందుటామని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు కొమ్ముకృష్ణకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన జైనథ్ తహసీల్దార్ కార్యాలయం, జైనథ్ పోలీసు స్టేషన్, జైనథ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అధికారులు నాయకులు ఉపాధ్యాయులతో కలిసి 2025 నూతన సంవత్సరంకు సంబంధించిన క్యాలెండర్‌లను విడుదల చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పై ఎల్లప్పుడు ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జైనథ్ మండల తహసీల్దార్ శ్యాంసుందర్, డిప్యూటీ తహషీల్దార్ రాథోడ్‌రాజేశ్వరి, జైనథ్ పోలీసురూరల్ సీఐ సాయినాథ్, ఎస్సై వి.పురుషోత్తం, ఏఎస్సై స్వామి, పీఆర్టీయూ జైనథ్ మండల అధ్యక్షులు రావుత్‌రవీందర్, ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాపురావ్, రాష్ట్ర జిల్లా మండల నాయకులు ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, కె.వెంకటరమణ, ఎ.దయానంద్‌రెడ్డిలతో పాటు ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

సీఎం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి2 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం, సీఎం తీరుకు నిరసనగా సమ్మెలో భాగంగా 24వ రోజు గురువారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఫొటోలు ముఖానికి పెట్టుకొని నిరసన తెలిపారు. కలెక్టరేట్ ఎదుట గల సమ్మె శిబిరం నుంచి ఉద్యోగులు ర్యాలీగా వచ్చారు. అనంతరం ఎన్టీఆర్ చౌరస్తాలో సీఎం, మంత్రుల మాస్కులతో ఇచ్చిన హామీలను అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పడల రవీందర్, జిల్లా అధ్యక్షురాలు ప్రియాంక, ప్రధాన కార్యదర్శి ధరమ్ సింగ్, వెంకటి,పార్థసారథి, శ్రీకాంత్, ప్రవీణ్, కేశవ్ పాల్గొన్నారు.

సారు సెలవులో ఉంటే బడి బంద్



తాళం వేసి ఉన్న జల్లుగూడా గిరిజన ప్రాథమిక పాఠశాల

● ఇదీ జల్లుగూడలోని ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల దుస్థితి


గ్రామంలో ఆడుకుంటున్న విద్యార్థులు

బజార్‌హత్నూర్, జనవరి02(ఆంధ్రజ్యోతి): సారు సెలవులో ఉంటే బడికి కూడా సెలవే అన్నట్లుగా మండల పరిధిలోని ప్రభుత్వ గిరిజన పాథమిక పాఠశాలల పనితీరు కొనసాగుతోంది. బజార్‌హత్నూర్ మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జల్లుగూడాలోని ప్రభుత్వ గిరిజన పాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు సెలవులో ఉండడంతో పాఠశాలకు కూడా సెలవే అన్నట్లుగా పాఠశాల తలుపులు కూడా తెరుచుకోలేదు. అక్కడ విద్యనభ్యసించే విద్యార్థులు పాఠశాల పరిసర ప్రాంతాలలో ఆడు కుంటూ కనిపించారు. ఈ విషయం కాంప్లెక్స్ హెచ్ఎంను అడుగగా అక్కడ పనిచేసే ఉపాధ్యాయుడు సెలవులో ఉన్నాడని తెలిపారు. ఓ పక్కన గిరిజన పాఠశాలలో పనిచేసే సీఆర్టీలు కొన్ని రోజులుగా సమ్మెలో కొనసాగుతుండడంతో అంతంత మాత్రంగానే తరగతులు నిర్వహిస్తున్న సమయంలో ఉన్న ఉపాధ్యాయులు కూడా సెలవులు పెడితే విద్యార్థుల చదువెలా కొనసాగుతోందని మండలవాసులు వాపోతున్నారు. పిల్లలకు విద్య అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

రాష్ట్ర స్థాయిలో తానూర్ విద్యార్థుల ప్రతిభ


రెజ్లింగ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

తానూర్ రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి సిఎం కప్ ఛాంపియన్‌షిప్ రెజ్లింగ్ పోటీల్లో తానూర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయులు సాయిబాబా తెలిపారు. హన్మకొండ వేదికగా జరుగుతున్న ఈ రాష్ట్ర స్థాయి సీఎం కప్ ఛాంపియన్‌షిప్ రెజ్లింగ్‌పోటీల్లో పాఠశాలకు పదోతరగతి చదువుతున్న జి. గంగాప్రసాద్ 55కేజీల విభాగంలో, 9వ తరగతి చదువుతున్న సీహెచ్ బాలాజీ 45కేజీల విభాగంలో రాష్ట్ర స్థాయిలో రజత పతకాన్ని సాధించినట్లు తెలిపారు. సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ రిజిస్ట్రేషన్లు

● ఆరా తీసిన రిజిస్ట్రేషన్ల డీఐజీ ● వివరాలు సమర్పించాలని నిర్మల్ డీఆర్వోకు ఆదేశం

భైంసా, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను కాలరాస్తూ ఇక్కడి కార్యాలయంలో నెలరోజులుగా పలు ప్లాట్లు అక్రమంగా రిజిస్ట్రేషన్ అయినట్లుగా తెలిసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లింక్ డాక్యుమెంట్లు ఉన్న ప్లాట్ల రిజిస్ట్రేషన్లు చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఇక్కడి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఈ నిబంధనలను పక్కనపెట్టి రిజిస్ట్రేషన్లు జరిగినట్లుగా తెలిసింది. భైంసాలోని సర్వే నంబరు 216/1/7లో గత సంవత్సరం నవంబర్ 28వ తేది నుంచి డిసెంబర్ 30వ తేది వరకు ఐదుప్లాట్లు నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ అయ్యాయి. సంబంధిత సర్వే నంబరులో 84 గుంటల భూమి ఉండగా లే అవుట్, ఎలాంటి అనుమతి లేకుండా ప్లాట్ల విక్రయాలు జరిగాయి. 84 గుంటల భూమికి ఉన్న లింక్ డాక్యుమెంట్‌నే ప్లాట్ల లింక్ డాక్యుమెంట్లుగా చూపి రిజిస్ట్రేషన్లు జరిగినట్లుగా తెలిసింది. సంబంధిత అక్రమ రిజిస్ట్రేషన్ల విషయంలో ఇక్కడి ప్రాంతానికి చెందిన వ్యక్తి ఒకరు కరీంనగర్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల శాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ (డీఐజీ) రవీందర్‌కు ఫిర్యాదు చేసినట్లుగా తెలిసింది. ఇందుకు స్పందించిన డీఐజీ భైంసాలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై ఆరాతీసినట్లు సమాచారం. వివరాలు సేకరించి నివేదిక సమర్పించాలని డీఆర్వో రవీందర్ రావ్‌కు ఆదేశించినట్లుగా తెలిసింది. సంబంధిత విషయమై డీఆర్వో రవీందర్‌రావ్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా డీఐజీ వివరాలు సమర్పించాలని ఆదేశించిన మాట వాస్తవమేనన్నారు. భైంసా సబ్‌రిజిస్ట్రార్‌కు వివరాలు ఇవ్వాలని సూచించినట్లుగా పేర్కొన్నారు.


భైంసా రిజిస్ట్రేషన్ కార్యాలయం


ప్లాట్ డాక్యుమెంట్

'మహిళా జాగృతికి కంకణబద్ధులు కావాలి'

భైంసా, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): అధునిక పోకడలతో అంతరించిపోతున్న సనాతనమైన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టు, బొట్టు విషయాల్లో మహిళలను జాగృతపరిచేందుకు మాతృశక్తి , అనుబంధ సంస్థల కార్యవర్గ ప్రతినిధులు కంకణబద్ధులు కావాలని వీహెచ్‌పీ ప్రాంత సహ సంయోజక్ శ్రీవాణి పిలుపునిచ్చారు. గురువారం భైంసాలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన నగర మాతృశక్తి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా భైంసా నగర్ మాతృశక్తి సంయోజక్‌గా సుప్రియ, సహ సంయోజక్‌గా రామవి, సత్సంగ్,బాల సంస్కార్ కేంద్ర ప్రముఖ్‌గా మియాపురం శ్రీవాణి, పెన్సన్‌వార్ జ్యోతి సేవా ప్రముఖ్‌గా బచ్చు మమత, సహాసేవా ప్రముఖ్‌గా ధనశ్రీ, ముత్యం స్రవంతి, గుజ్జల్‌వార్ సవిత, గంగామణి, విశాలలు బాధ్యతలు స్వీకరించారు.

ఫొటో న్యూస్


జడకొప్పులో భాగంగా ఓనామజడ అల్లుతున్న చిన్నారులు


జడకొప్పులో కోలాటాలు ఆడుతున్న చిన్నారులు

జడకొప్పు కోలాటం...

ఒకప్పుడు ఓ వెలుగు వెలిగి... వివిధ కారణాలతో మరుగునపడిన ప్రాచీన కళకు మళ్లీ ప్రాణం పోస్తున్నారు ఈ చిన్నారులు. మంథనం ఒక సంకల్పం అనేక కళా సంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు గోపాలకృష్ణ మఠంలో జడకొప్పు కోలాటాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు వేదిక ఆధ్వర్యంలో పలువురు చిన్నారులకు కోలాటాన్ని నేర్పిస్తున్నారు. నాలుగు రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకల్లో రోజుకో జడ వేయనున్నారు. తొలిరోజున ఓనామ జడ, రెండోరోజు కృష్ణజడ, మూడోరోజు తడకజడ, నాలుగోరోజు లక్ష్మిజడ వేస్తారు. ఈ ప్రక్రియను అత్యంత భక్తి శ్రద్ధల నడుమ నిర్వహిస్తారు. (ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్ స్టాఫ్‌ఫొటోగ్రాఫర్)

మహిళా పోలీసులు భేష్!

పురుషులతో సమానంగా మహిళలు సైతం ఆయా రంగాలలో రాణిస్తున్నారు.అన్ని విభాగాల్లోను తమ సత్తా చాటుతున్నారు. ఏ విధులు కేటాయించినా ధైర్యంగా నిలబడి డ్యూటీలు చేస్తున్నారు. ప్రత్యేక ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు, బందోబస్తుల సమయంలో పనిచేసే క్విక్‌రియాక్షన్ టీమ్‌లోను సేవలు అందిస్తూ ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకుంటున్నారు. అందులో భాగంగానే ఆదిలాబాద్ కలెక్టరేట్ వద్ద గురువారం ఆదివాసీల ఆందోళన నేపథ్యంలో చేతుల్లో లాఠీలు పట్టుకుని... తలకు హెల్మెట్ పెట్టుకుని ధైర్యసాహసాలతో మహిళా కానిస్టేబుళ్లు విధులు నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది.మరెందరిలోనూ స్ఫూర్తి నింపింది.
(ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్ స్టాఫ్‌ఫొటోగ్రాఫర్)


బందోబస్తు పర్యవేక్షిస్తున్న పోలీసులు

వైభవంగా ప్రారంభమైన మహాసాయి పారాయణం


పట్టణంలో సాయి పల్లకి, సాయి పాదుల ఊరేగింపు

నిర్మల్ అర్బన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణంలోని సాయిదీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా సాయి పారాయణ కార్యక్రమం గురువారం వైభవంగా ప్రారంభమైంది. ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు జరుగనున్న ఈ పారాయణ వేడుకల్లో తొలి రోజు షిర్డి నుంచి వచ్చి సాయి పల్లకి, సాయి పాదుకల ఊరేగింపు కార్యక్రమం శోభాయమానంగా సాగింది. షిర్డికి చెందిన వికాస్ మహారాజ్ నేతృత్వంలో సాయి పల్లకితో పాటు పాదుకలను మహాపారాయణ కార్యక్రమం నిర్వహణ కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చారు. మొదట గండి రామన్న క్షేత్రంలోని సాయిబాబా ఆలయానికి చేరుకున్న ఈ పిల్లకిని మహా పారాయణం నిర్వహించే శాస్త్రినగర్‌లోని అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ శోభాయాత్రలో దారి పొడవునా సాయిభక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం సాయి పారాయణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిదీక్ష సేవా సమితి అధ్యక్షులు లక్కడి మాట్లాడుతూ... నేటి నుంచి వారం రోజుల పాటు సాయి పారాయణ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో సాయిభక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని సాయి కృపకు పాత్రులు కావాలని కోరారు. సాయి పారాయణం నిర్వహించే భక్తుల కోసం ఇక్కడ అన్ని ఏర్పాట్లను చేశామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో సాయి దీక్ష సేవా సమితి సభ్యులు రాంరెడ్డి, పూదరి నరహరి, జైపాల్ రెడ్డి, నందు, కోల శంకర్, తిరుపతి, ప్రకాష్ గౌడ్, నారాయణ రెడ్డి, లింగారెడ్డి, రేఖ, తదితరులతో పాటు సాయి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

11 నుంచి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు

నిర్మల్ రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు ఈ నెల 11 నుంచి నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు తెలిపారు. డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు 11, 12, 16, 17వ తేదీల్లో నాలుగు రోజుల పాటు ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలు జరుగు తాయని పేర్కొన్నారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్ పరీక్షలు ఈ నెల 11వ తేదీన (ఒక్కరోజు) ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలు నిర్వహించబడతాయని వివరించారు. అలాగే టైలరింగ్, ఎంబ్రాయిడరీ హయ్యర్ పరీక్షలు ఈ నెల 12వ తేదీన ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలు, 16వ తేదీన ఉదయం పూట, రెండురోజుల పాటు నిర్దేశించబడిన కేంద్రాల్లో నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


సూచనలు అందజేస్తున్న మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్

తానూర్ , జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అధికారి దూప్‌సింగ్ అన్నారు. మండలంలోని బేల్‌తరోడా గ్రామసమీపంలో గల అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద నెలరోజుల పాటు జరిగే జాతీయ రోడ్డుభద్రత వారోత్సవాల సందర్భంగా వాహనాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వాహనదారులతో మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలని, డ్రైవింగ్ లైసెన్సు, వాహనం ఇన్సూరెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఫోర్‌విలర్ వాహనాదారులు వాహనంలో ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకొని వాహనాన్ని నడపాలన్నారు. మరి ముఖ్యంగా వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్స్ మాట్లాడవద్దని సూచించారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు ట్రాఫిక్ రూల్స్‌ను ప్రతిఒక వాహనదారులు పాటించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లయితే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

నిర్మల్ రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని ఎస్పీ జానకీషర్మిల అన్నారు. నిర్మల్ రూరల్ మండలం కొండాపూర్‌లో గల శాంతినికేతన్ మానసిక వికలాంగుల కేంద్రంలో నూతన సంవత్సరం, చలికాలం పురస్కరించుకుని వికలాంగులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఉద్యోగంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ మీ అందరిని కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో శాంతినికేతన్ డాక్టర్ పన్నెల జనార్ధన్, డాక్టర్ కృష్ణంరాజు, డైరెక్టర్ శనిగారపు చిన్నయ్య, టీచర్ రేఖ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.5, కనిష్ఠం 9.7



పెన్‌గంగా నుంచి యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్న దృశ్యం (ఫైల్)



ఇసుక దొంగలు!

- పెన్‌గంగాలో తగ్గిన నీటి ప్రవాహం
- నది సమీప గ్రామాల్లో మొదలైన ఇసుక టెండర్లు
- రాజకీయ అండదండలతో రెచ్చిపోతున్న మాఫియా
- ఒక్కో రీచ్ రూ.10లక్షల నుంచి రూ.65లక్షల వరకు డిమాండ్
- అన్ని తెలిసినా అడ్డుకోలేక పోతున్న అధికార యంత్రాంగం

ఆదిలాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా సరిహద్దుల్లో ప్రవహిస్తున్న పెన్‌గంగా నదిని దోచుకునేందుకు ఇసుక దొంగలు వస్తున్నారన్న టాక్ జోరుగా వినిపిస్తోంది. నదిలో నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో ఇసుక తవ్వకాలను చేపట్టేందుకు మైనింగ్ మాఫియా సిద్ధమవుతోంది. ప్రతియేటా జనవరిలోనే టెండర్లను నిర్వహించి జూన్ వరకు ఇసుక తవ్వకాలను చేపడుతారు. ఇప్పటికే కొన్ని గ్రామాలల్లో ఇసుక టెండర్లు పూర్తికాగా మిగతా గ్రామాలల్లో టెండర్లను నిర్వహించేందుకు వీడీసీలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా భీంపూర్, తాంసి, జైనథ్, బేల మండలాల సరిహద్దు గ్రామాలల్లో విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలను చేపట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ప్రతియేటా పెన్‌గంగాలో జోరుగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నా.. మైనింగ్ శాఖ అధికారులు ప్రేక్షక పాత్ర వహించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏదైనా ఫిర్యాదు వస్తేనే మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు హడావిడి చేయడం.. ఆపైగా అంతా మామూలుగానే మారిపోతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ఎక్కడా అధికారిక రీచ్‌లు లేక పోయినా.. అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నా అధికార యంత్రాంగం అడ్డుకోక పోవడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై మైనింగ్ ఏడీని ఫోన్‌లో వివరణ కోరగా స్పందించలేదు.

అభివృద్ధి పేరిట దందా

పెన్‌గంగా నది సమీప గ్రామాలల్లో అభివృద్ధి పేరిట అనాధికారికంగా ఇసుక దందా కొనసాగుతుందన్న ఆరోపణలు వస్తున్నాయి. ప్రతియేటా ఇదేతంతు కనిపిస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదంటున్నారు. ఇప్పటికే బేల మండలం కాంగర్‌పూర్, సాంగిడి, జైనథ్ మండలం ఆనంద్‌పూర్, పెండల్‌వాడ, భీంపూర్ మండలం గొల్లఘాట్ తాంసిలలో ఇసుక టెండర్లు దాదాపుగా పూర్తయినట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే వడూర్, అంతర్గావ్, గుబిడి గ్రామాలు టెండర్లు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. మిగతా గ్రామాలల్లోనూ వరద నీరు తగ్గుముఖం పట్టగానే టెండర్లు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామాల అభివృద్ధి పేరిట యేటా లక్షల రూపాయలను వసూలు చేస్తు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. అసలు నిబంధనల ప్రకారం ఇసుక రీచ్‌లను నిర్వహించేందుకు ఎక్కడా అవకాశం లేదని తెలుస్తోంది. అయినా అడ్డగోలుగా తవ్వకాలు చేపడుతూ పెన్‌గంగా నదిని జల్లెడ పడుతూ దోచుకుంటున్నారు.

ఇసుక మాఫియాకు నేతల అండ

నదిలో ఇసుక తవ్వకాలను చేపడుతున్న మాఫియాకు రాజకీయ నేతల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీల వారీగా ఇసుక రీచ్‌లను దక్కించుకుంటున్నారు. కొందరు నేతలైతే ఇసుక వ్యాపారం కోసమే పార్టీ కండువాను వేసుకుంటున్నట్లు తెలుస్తోంది. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా ఇసుక టెండర్లను దక్కించుకుంటున్నారు. తమ అనుచరులకు ఇసుక టెండర్లు దక్కేవిధంగా నియోజకవర్గ స్థాయి నేతలు కీలకంగా వ్యవహరిస్తున్నారు. వారి అండదండతోనే ఇసుక దందాను చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. తమ అక్రమదందాకు అడ్డువస్తున్న అధికారుల పై బెదిరింపులకు సైతం దిగుతున్నారు. ముఖ్యంగా మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయి. కొన్ని మండలాల్లో అధికారులు కూడా ఇసుక మాఫియాతో చేతులు కలపడంతో అక్రమదందాకు అడ్డూఅదుపు లేకుండా పోయిందంటున్నారు. గ్రామాల్లో కొంత మంది నేతలు పెత్తనం చలాయిస్తూ ఇసుక టెండర్లను దక్కించుకుంటున్నట్లు తెలుస్తోంది.

ఇసుకకు భారీ డిమాండ్

జిల్లాలో ఎక్కడా ఇసుక రీచ్‌లు లేక పోవడంతో పెన్‌గంగా నది ఇసుకకు భారీ డిమాండ్ ఏర్పడుతోంది. ఈ నది నుంచి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు గుడిహత్నూర్, ఇచ్చోడ వరకు ఇసుకను తరలిస్తూ అమ్మేసుకుంటున్నారు. ఒక్కో ట్రాక్టర్ రూ.3వేల నుంచి రూ.5వేల వరకు విక్రయిస్తున్నారు. అలాగే ఒక్కో బెంజ్ టిప్పర్ రూ.7వేల నుంచి రూ.15వేల వరకు ధర పలుకుతుంది. దీంతో ఇసుక మాఫియా టెండర్లను దక్కించుకునేందుకు ఎంతకైనా తెగిస్తున్నారు. రాజకీయ, ఆర్థిక పలుకుబడితో ఇసుక టెండర్లలో కొందరునేతలు చక్రం తిప్పుతున్నారు. టెండర్ సొమ్ము పోగా రెండింతలుగా లాభాలు రావడంతో ఇసుక దందాపై కన్నేస్తున్నారు. గుట్టుచప్పుడుకాకుండా గ్రామాల్లో టెండర్లను నిర్వహిస్తూ ఇసుక రీచ్‌లను అమ్మేస్తున్నారు. ఒక్కో ఇసుక రీచ్ రూ.10లక్షల నుంచి రూ.65లక్షల వరకు డిమాండ్ ఉందంటే జిల్లాలో ఏ మేరకు ఇసుక దందా సాగుతుందో తెలుస్తూనే ఉంది. బేల మండలం కాంగర్‌పూర్‌లో రూ.62లక్షలు, సాంగిలో రూ.16లక్షలు, ఆనంద్‌పూర్‌లో రూ.16.50లక్షలు, సాంగిడిలో రూ.18.50లక్షలు, గొల్లఘాట్ తాంసిలో రూ.15.50లక్షలకు పలువురు ఇసుక టెండర్‌లను దక్కించుకున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. టెండర్లు దక్కించుకున్న వ్యాపారులు ఆర్థిక పరపతితో అధికారులను కూడా తమదారికి తెచ్చుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది.

నేడు జిల్లాకు రానున్న ఏకసభ్య కమిషన్ రాక

ఆదిలాబాద్‌అర్బన్,జనవరి2(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డా.షమీమ్ అక్తర్ శుక్రవారం జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షిషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో బహిరంగ విచారణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జరుగనున్న ఈబహిరంగ విచారణలో ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కులాల సంఘాల నాయకులు, ప్రజలు తమ అభిప్రాయాలను, వినతులను సమర్పించవచ్చని సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

- రవాణా శాఖాధికారి శ్రీనివాస్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రవాణా శాఖాధికారి

ఆదిలాబాద్,జనవరి2(ఆంధ్రజ్యోతి):విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులను అప్రమత్తం చేయాలని రవాణా శాఖాధికారి ఆలే శ్రీనివాస్ అన్నారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో జాతీయ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతీ విద్యార్థి తమ కుటుంబ సభ్యులను అప్రమత్తం చేస్తే ప్రమాదాలు కొంత మేరకు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీరీజినల్ మేనేజర్ సోలోమాన్, ఏఎంవీఐ హరీంద్రకుమార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

ఉట్నూర్,జనవరి2(ఆంధ్రజ్యోతి):ఉట్నూర్‌మండలకేంద్రంలోని అయ్యప్ప దేవాలయాన్ని గురువారం ఖానాపూర్ నియోజక వర్గ శాసన సభ్యులు వెడ్మబొజ్జు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు అయ్యప్ప దీక్షపరులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. అనంతరం అయ్యప్ప స్వాములతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐటీడీఏ ఈఈ భీంరావు, పాక్స్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అయ్యప్ప స్వామి దీక్షపరులు ఉన్నారు.



అయ్యప్ప ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మబొజ్జు

ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి

- పరిశ్రమల శాఖ ఈఎం పద్మభూషణ్‌రాజు

ఆదిలాబాద్‌అర్బన్/ఆదిలాబాద్‌రూరల్ జనవరి2 (ఆంధ్రజ్యోతి):నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేస్తున్నామని పరిశ్రమల శాఖ జీఎం పద్మభూషణ్ రాజు అన్నారు. గురువారం పరిశ్రమల శాఖలో వివిధ రుణాలను దరఖాస్తుల వారి కోసం ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని నిరుద్యోగులు కార్యాలయానికి చేరుకుని వారి ప్రపోజల్స్‌ను మేనేజర్‌కు అందించారు. వాటిని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ జీఎం పద్మభూషణ్‌రాజు మాట్లాడుతూ నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. వాటి గురించి సరైన అవగాహన లేని కారణంగా పొందలేక పోతున్నారన్నారు. అందుకే ప్రతీ సోమవారం, గురువారం రెండు రోజుల ప్రత్యేకంగా ఫిర్యాదుల విభాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలా దరఖాస్తులు, ఎవరిని సంప్రదించాలని, సబ్సిడీ ఎంత వస్తుంది తదితర వాటిని వారికి క్లుప్తంగా వివరిస్తామన్నారు. అంతేకాకుండా పరిశ్రమల శాఖల నుంచి అందే సబ్సిడీ గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, టీప్రైడ్, టీఐడియా లాంటి పథకాలను వినియోగించేలా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ఏపీఎం సునంద, డీఆర్‌పీ శివ, సీఎస్ఈ సెంటర్ నిర్వాహకులు రాహుల్, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ అజారొద్దిన్ పాల్గొన్నారు.

కనుగుట్టలో విద్యుత్ సమస్యను పరిష్కరిస్తాం : డీఈ

బోథ్,జనవరి2(ఆంధ్రజ్యోతి):మండలంలోని కనుగుట్ట గ్రామానికి సరఫరా అవుతున్న విద్యుత్ అస్తవ్యస్తంగా ఉందని విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అంతరాయం వల్ల తమ పంటలు ఎండిపోతున్నాయని కనుగుట్ట గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే గురువారం సమస్య పరిష్కారానికి రాస్తారోకో, ధర్నా చేయాలనినిర్ణయించుకున్నారు.విషయం తెలుసుకున్న విద్యుత్‌శాఖ డిలక్ష్మణ్‌తో పాటు స్థానిక ఎస్సై ప్రవీణ్ గురువారం ఉదయం గ్రామానికి చేరుకున్నారు. రైతులతో సమావేశమై విద్యుత్ సరఫరా అంతరాయం ఏమిటనే విషయాన్ని చర్చించారు. తమ గ్రామం నుంచి వెళ్తున్న విద్యుత్ లైన్‌కు మేడి శివారులో ఉన్న పొలాలకు వెళ్లే విద్యుత్తు లైనుకు కనెక్షన్ ఇవ్వడం వల్ల లో వోల్టేజీ సమస్య తలెత్తిందని వివరించారు. దీంతో మేడి వైపు వెళ్లే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని ఆందోళన చెందవద్దని రైతులకు వివరించారు.దీంతో రైతులు శాంతించారు. విద్యుత్ సమస్య విషయమై ఇబ్బం దులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. తాము రైతుల సమస్యలు పరిష్కరించేందుకే ఉన్నామని ఎలాంటి ఆం దోళన చెందవద్దని రైతులకు తెలిపారు. దీంతో రైతులు భవిష్యత్తులో సైతంత మకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.



రైతులతో మాట్లాడుతున్న డీఈ, ఎస్సైలు

ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

- ఆర్టీసీ ఆర్ఎం సోలోమాన్

ఆదిలాబాద్‌అర్బన్, జనవరి2 (ఆంధ్రజ్యోతి):ప్రస్తుత కాలంలో రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆర్టీసీ ఆర్ఎం సోలోమన్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో పాటల ద్వారా అవగాహన కల్పించారు. దీనికి ఆర్ఎం ముఖ్య అతిథిగా హాజరై పలు విషయాలను తెలియజేశారు.ఈ సందర్భంగా ఆర్టీసీ ఆర్ఎం సోలోమాన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించుకోవడానికి ప్రతీ సంవత్సరం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తామన్నారు.రోడ్డు ప్రమాదాలు తగ్గాలంగే జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ పోతారెడ్డి, ట్రాఫిక్ సూపర్ వైజర్ పోశెట్టి, అయిల్ డీసీ వందన, కళాకారులున్నారు.

జగదాంబ దేవి జాతరకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

భోథ్,జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవుల నాయక్ తండ గ్రామం వద్దనున్న జగదాంబ దేవి ఆలయంలో జరగనున్న జాతరకు రావాలని స్థానిక శాసన సభ్యులు అనిల్ జాదవ్‌ను గ్రామస్తులు ఆహ్వానించారు. శుక్రవారం (నేడు) జరిగే జాతరలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సదర్ లాల్ మాజీ సర్పంచ్ రమణ, సురేందర్ సకారం తదితరులు ఉన్నారు.

నాగోబా జాతర వైభవంగా నిర్వహించాలి

- భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి
- ఐదు కిలో మీటర్ల లోపు మద్యం షాపులు బంద్ చేయాలి
- ఈనెల 28న నాగోబా మహా పూజ, 31న నాగోబా దర్బార్
- జిల్లా కలెక్టర్ రాజర్షిషా వెల్లడి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

ఇంద్రవెల్లి,జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీల ఆరాధ్య దైవం, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ నాగోబా జాతరను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. గురువారం మండలంలోని కేస్లాపూర్ నాగోబా దర్బార్ హాల్‌లో జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా, జిల్లా ఎస్పీగౌస్ ఆలంతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులతో పాటు ఐటీడీఏ, పోలీస్, దేవాదాయశాఖ తదితర అధికారులతో జాతరలో శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు భక్తులు, మెస్రం వంశీయులకు కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తు లకు కల్పించే సౌకర్యాలతో పాటు జాతరలో చేపట్టే పనులతో పాటు ఏర్పాట్ల పనులను శాఖలవారీగా అధికారులకు అప్పగించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నాగోబా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 28న నాగోబా మహాపూజతో జాతర ప్రారంభ మవుతుందని, 31ననాగోబా దర్బార్ నిర్వహించనున్నట్లు వివరిం చారు. ఈనెల 20 వరకు జాతర ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఏర్పాట్ల పనులపై నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జాతర ప్రారంభం నుంచి ముగిసే వరకు నిత్యం పారిశుధ్య పనులు చేపడుతూ శుభ్రతను పాటించాలన్నారు. 24 గంటల పాటు విద్యుత్ సరఫరా, తాగునీటికి ఇబ్బందుల్లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ స్థలంతో పాటు ట్రైబజార్, ప్రభుత్వ శాఖలకు చెందిన అన్ని రకాల స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు.ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో పాటు వివిధ రకాల పూలతో అలంకరణ చేయాలని ఆదేశించారు. నాగోబా మహాపూజకు వచ్చే ప్రముఖులకు ప్రొటోకాల్ పాటించాలని ఆలయ ఈవో రాజమౌళికి సూచించారు. నాగోబా దర్శనానికి వచ్చే ప్రముఖులు, వీఐపీలు, ఇతర భక్తులతో పాటు మహిళలకు, పురుషులకు వేర్వేరుగా క్యూలైన్లను ఏర్పాటు చేయాలన్నారు. రద్దీ ప్రాంతంతో పాటు ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు.మెస్రం వంశీయులు సూచించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కేస్లాపూర్‌కు ఐదుకిలోమీటర్ల వరకు మద్యం షాపులు నిర్వహించకుండా ఎక్సైజ్‌శాఖ అధికారులుదృష్టి సారించాలన్నారు.

● భారీగా పోలీసు బందోబస్తు

నాగోబా జాతర నిర్వహణకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీగౌస్ ఆలం అన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించనున్నట్లు వివరించారు.

● నాగోబా జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

నాగోబా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావు పటేల్ అన్నారు. జాతరలో మెస్రం వంశీయులకు, వచ్చే భక్తులకు తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, పార్కింగ్ తదితర ఏర్పాట్లను చేయాలని కోరారు. తదనంతరం ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఉట్నూర్ సబ్‌కలెక్టర్ యువరాజ్ మార్మాట్‌తో కలిసి నాగోబా దేవతను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్‌సింగ్, ట్రైనీకలెక్టర్ అభిగ్యాన్ మలవియా పాల్గొన్నారు.

● నాగోబా జాతరకు శ్రీకారం

ఆదివాసీల ఆరాధ్య దైవం, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ నాగోబా జాతర నిర్వహణకు తొలి అడుగు పడింది. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో పుష్యమాసం అమావాస్యను పురస్కరించుకుని ఈ నెల 28న నిర్వహించే నాగోబా మహాపూజ(జాతర)కు మెస్రం వంశీయులు శ్రీకారం చుట్టారు. గురువారం రాత్రి కేస్లాపూర్ గ్రామంలోని పురాతన నాగోబా ఆలయం (మురాడి) లో ప్రత్యేక పూజలు నిర్వహించి నెల వంకను చూసి మొక్కుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మెస్రం చిన్ను పటేల్, కటోడ మెస్రం కోసేరావు, ప్రధాంజీ మెస్రం దాదారావ్, మెస్రం తుకారం, మెస్రం నాగనాథ్, మెస్రం ఆనంద్‌రావ పాల్గొన్నారు.



నెలవంకను చూసి పూజలు చేస్తున్న మెస్రం వంశీయులు

కాలనీవాసులకు సౌకర్యాలు కల్పించాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని కొమురం భీం కాలనీలో నివాసం ఉంటున్న ఆదివాసులకు సౌకర్యాలు కల్పించాలని తుడుందెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ గొడం గణేష్ అన్నారు. సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్‌తో గురువారం కాలనీ నుంచి ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కరెంట్ స్తంభాలు, లైట్లు పోలిన వాటిని చూపిస్తూ ఆందోళన చేపట్టారు. ధర్నా విషయమై పోలీసులు ముందస్తుగానే కలెక్టరేట్ ఎదుట భారీ పోలీసులను మోహరించి బందోబస్తు చేపట్టారు. ఈ సందర్భంగా గొడం గణేష్ మాట్లాడుతూ కొమురం భీరం కాలనీలో నివాసం ఉంటున్న ఆదివాసులకు విద్య, వైద్యం, కరెంట్ లాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. పిల్లల భవిష్యత్తుకు జిల్లా కేంద్రంలోని కొమురం భీరం కాలనీలో గుడిసెలు వేసుకొని ని వాసం ఉంటున్నారన్నారు. పట్టాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని దరఖాస్తులు ఇచ్చిన, దండాలు పెట్టిన ఎలాంటి చర్యలు లేవన్నారు. తాము ఆదివాసులుగా పుట్టడం నేరమని ప్రశ్నించారు. కరెంట్ లేక పోవడంతో రాత్రి సమయంలో చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు రేణుక, ఉయిక ఇందిరా, భూజంగ్‌రావ్, ముకుంద్‌రావ్, ప్రకాష్, లలిత పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్ శ్యామలాదేవికి పత్రం అందజేస్తున్న నాయకులు

పిట్లబొంగురంలో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఇంద్రవెల్లి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రక్త దానం చేస్తే ప్రాణ దానం చేసినటేనని జిల్లాకలెక్టర్ రాజర్షిషా అన్నారు.గురువారం మండలంలోని పిట్టబొంగురం గ్రామంలోనవజ్యోతి యూత్, గ్రామస్తులు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తాతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రా రంభించారు. ముందుగా గ్రామస్తులు అధ్వర్యంలో కలెక్టర్, ఐటీడీఏ పీవోలకు ఘన స్వాగతం పలికారు. 150 మంది స్వచ్ఛందంగా శిబిరానికి వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన వల్ల ఒకరి ప్రాణం కాపాడగలిగే అరుదైన అవకాశం కేవలం రక్త దానంతో మాత్రమే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, అదనపు ఎస్పీ కాజల్, సభ అధ్యక్షుడు వెట్టి రాజేశ్వర్ పటేల్, మాజీ ఐటీడీఏ చైర్మన్ సిడాం భీంరావ్,రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎం అండ్‌హెచ్‌వో నరేందర్ రాథోడ్,అదనపు డీఎంఅండ్‌హెచ్‌వో మనోహర్,డీఎం వో మెట్టపల్లి శ్రీధర్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్ పాల్గొన్నారు.

కళాశాలను తనిఖీ చేసిన డీఐఈవో



డీఐఈవోకు శుభాకాంక్షలు తెలుపుతున్న కళాశాల సిబ్బంది

బజార్‌హత్నూర్,జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం డీఐఈవో రవీందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయనకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు కళాశాల సిబ్బంది తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో తరగతుల నిర్వాహణ, బోధనతీరును పరిశీలంచి విద్యార్థులతో ముచ్చటించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు కష్టపడ కాకుండా ఇష్టపడిచదివి మంచి మార్కులు సాధించి కళాశాలకు,తల్లిండ్రులకు మంచిపేరును తీసుకురావాలన్నారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సునీల్, అధ్యాపకులు జ్ఞానేశ్వర్, ప్రదీప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.